హమారా చార్మినార్ వార్తాపత్రిక

తెలుగు దినపత్రిక

TGTEL/26/A1259

HAMARAA CHARMINAR VARTA PATRIKA

ప్రచురణ : మంచిర్యాల్ మంగళవారం 24-02-2026, ఎడిటర్ : మొహమ్మద్ ఫెరోజ్, సంపుటి 01, సంచిక 02 ,పేజీలు 4, వెల 2రూ

PUBLISHED FROM MANCHERIAL TUESDAY 24-02-2026 EDITOR : MOHAMMAD FEROZ VOLUME : 01 ISSUE : 03 PAGES 4 PRICE 2.00

ఏపీకి మేం సహకరిస్తున్నామా?



- నీళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తోందన్న
- బీఆర్ఎస్ నేతల ఆరోపణలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఖండించారు.
- తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచినవారు అలాంటి పనిచేస్తారా?: రేవంత్‌రెడ్డి

వరంగల్/హైదరాబాద్, ఫిబ్రవరి 22: నీళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తోందన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఖండించారు. ప్రజా జీవితంలో ఉండి తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన వారెవరైనా ఆ పని చేస్తారా అని నిలదీశారు. ఏపీ నుంచి వలసవచ్చి ఇక్కడ సెటిలైన వ్యక్తులైనా సహకరిస్తారా అని ప్రశ్నించారు. ఇలాంటి చౌకబారు ఆరోపణలతో ప్రయోజనం ఉం దదన్నారు. ఆ రాష్ట్రంలోని ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో దేవాదుల ప్రాజెక్టును సందర్శించాక ఆయన విలేకరులతో మాట్లాడారు. గోదావరి జలాలపైనే గాక కృష్ణా జలాలపైనా అనేక అపోహలు కల్పిస్తున్నారని విమర్శించారు. పక్క రాష్ట్రానికి నీటిని తరలించడానికి తాము సహకరిస్తున్నామని అంటున్నారని తప్పుబట్టారు. 'కృష్ణా జలాలపై శాసనసభలోనే పూర్తి స్థాయి చర్చ చేపట్టాం. బహిరంగ సభలు పెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలివ్వడం వద్దు. ఉమ్మడి రాష్ట్రంలో ఏం జరిగింది.. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ హయాంలో హరీశ్‌రావు మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగింది.. రెండేళ్లుగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందో చర్చించేందుకు అసెంబ్లీకి ఆహ్వానిస్తున్నాం. కృష్ణా జలాలకు సంబంధించిన అంశాలపై మొన్నటి సభలో వివరణ ఇచ్చాం. మీ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి మాపై ఆరోపణలు చేయడం సబబు కాదు. మీరు తప్పు చేశారా లేదా అన్నది ప్రజలు గుర్తించారు.. శిక్షించారు. గోదావరి జలాలపై సభలో కూర్చుని చర్చ చేద్దాం.

తన పేరుతో సంస్థల ఏర్పాటుపై స్పందించిన కేటీఆర్



కేటీఆర్ సేవా సమితి, కేటీఆర్ సేవ పేరుతో కార్యకలాపాలు
తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని స్పష్టీకరణ
ఎవరైనా పని చేయాలనుకుంటే బీఆర్ఎస్ పార్టీలో కలిసి పని చేయాలని సూచన

పెళ్లి పీటల వరకు వెళ్లేదాకా నమ్మకండి: యువతులకు సజ్జనార్ హెచ్చరిక



నిశ్చితార్థం తర్వాత కూడా యువతులు అప్రమత్తంగా ఉండాలన్న సజ్జనార్
పెళ్లి ఖాయమైందని శారీరకంగా లోబరుచుకుంటారని హెచ్చరిక
పెళ్లి సమయం దగ్గర పడ్డాక తమ అసలు రంగు బయటపెడతారన్న సజ్జనార్
అదనపు కట్నం కోసం డిమాండ్ చేస్తారని హెచ్చరిక

పెళ్లి పేరుతో జరుగుతున్న కొత్త తరహా మోసాలు ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతున్నాయి. కేవలం ప్రేమ వ్యవహారాల్లోనే కాకుండా, పెద్దలు కుదిర్చిన సంబంధాల్లో కూడా యువతులు మోసపోతుండటంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక హెచ్చరికలు జారీ చేశారు. నిశ్చితార్థం అయిన తర్వాత కూడా యువతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం మోసగాళ్లు తమ పంథాను మార్చుకున్నారని, ముందుగా సంప్రదాయబద్ధంగా పెళ్లి చూపులు, నిశ్చితార్థం జరిపించుకుని... ఆ తర్వాత పెళ్లి ఖాయమైంది కదా అనే చనువును ఆసరాగా చేసుకుని యువతులతో సన్నిహితంగా మెలగడం, మాయమాటలతో వారిని ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేస్తూ శారీరకంగా లోబరుచుకోవడం వంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని సజ్జనార్ తెలిపారు. తీరా పెళ్లి సమయం దగ్గర పడ్డాక, తమ అసలు రంగును బయటపెడుతూ... అదనపు కట్నం కావాలని, లేదంటే పెళ్లి రద్దు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తన ట్వీట్‌లో పేర్కొన్నారు.అయితే, సమాజంలో పరువు పోతుందనే భయంతో చాలా

ఏపీకి మేం సహకరిస్తున్నామా?

నీళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తోందన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఖండించారు.

తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచినవారు అలాంటి పనిచేస్తారా?: రేవంత్‌రెడ్డి వరంగల్/హైదరాబాద్, ఫిబ్రవరి 22: నీళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభు త్వం ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తోందన్న బీఆర్ఎస్ నేతల ఆరోపణలను తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఖండించారు. ప్రజా జీవితంలో ఉండి తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచిన వారెవరైనా ఆ పని చేస్తారా అని నిలదీశారు. ఏపీ నుంచి వలసవచ్చి ఇక్కడ సెటిలైన వ్యక్తులైనా సహకరిస్తారా అని ప్రశ్నించారు. ఇలాంటి చౌకబారు ఆరోపణలతో ప్రయోజనం ఉం దదన్నారు. ఆ రాష్ట్రంలోని ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో దేవాదుల ప్రాజెక్టును సందర్శించాక ఆయన విలేకరులతో మాట్లాడారు. గోదావరి జలాలపైనే గాక కృష్ణా జలాలపైనా అనేక అపోహలు కల్పిస్తున్నారని విమర్శించారు. పక్క రాష్ట్రానికి నీటిని తరలించడానికి తాము సహకరిస్తున్నామని అంటున్నారని తప్పుబట్టారు. 'కృష్ణా జలాలపై శాసనసభలోనే పూర్తి స్థాయి చర్చ చేపట్టాం. బహిరంగ సభలు పెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలివ్వడం వద్దు. ఉమ్మడి రాష్ట్రంలో ఏం జరిగింది.. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ హయాంలో హరీశ్‌రావు మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగింది.. రెండేళ్లుగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు ఏం జరిగిందో చర్చించేందుకు అసెంబ్లీకి ఆహ్వానిస్తున్నాం. కృష్ణా జలాలకు సంబంధించిన అంశాలపై మొన్నటి సభలో వివరణ ఇచ్చాం. మీ తప్పిదాలను కప్పిపుచ్చుకోవడానికి మాపై ఆరోపణలు చేయడం సబబు కాదు. మీరు తప్పు చేశారా లేదా అన్నది ప్రజలు గుర్తించారు.. శిక్షించారు. గోదావరి జలాలపై సభలో కూర్చుని చర్చ చేద్దాం. మేం ఏదైనా సవరించుకోవాల్సి ఉంటే అందుకు అభ్యంతరం లేదు' అని స్పష్టం చేశారు. కేసీఆర్ తెలంగాణ సమాజానికి ఉపయోగపడే మంచి పుస్తకాలు చదవాలని, చిన జీయర్‌స్వామి సూక్తులు, మంచి ప్రవచనాలు వినాలని సూచించారు. అంతేతప్ప ప్రజలపై విషం కక్కవద్దని.. తమ వారసత్వ ఆస్తిని ఎవరో కొల్లగొట్టారన్నట్లుగా కడుపులో బాధ పెట్టుకుంటే ఆరోగ్యం దెబ్బతింటుందని రేవంత్ వ్యాఖ్యానించారు.

తేజస్ జెట్ క్రాష్ అయిందన్న వార్తలను ఖండించిన హెచ్ఏఎల్

హమారా చార్మినార్ వార్త పత్రికా హైదరాబాద్

భారత వైమానిక దళానికి చెందిన తేలికపాటి యుద్ధ విమానం తేజస్ 'క్రాష్' అయిందంటూ వచ్చిన మీడియా నివేదికలను హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఖండించింది. అది ప్రమాదం కాదని, కేవలం ఒక చిన్న సాంకేతిక సమస్య మాత్రమేనని సోమవారం స్పష్టం చేసింది. ఈ మేరకు హెచ్ఏఎల్ అధికారిక ప్రకటన విడుదల చేసింది.తేజస్ ఘటనపై వచ్చిన మీడియా కథనాలను గమనించాం. ఇందులో వాస్తవాలను స్పష్టం చేయాలనుకుంటున్నాం. తేజస్ విమానం క్రాష్ అయినట్లు ఎటువంటి నివేదిక లేదు. అది కేవలం ఒక చిన్న సాంకేతిక సమస్య మాత్రమే అని హెచ్ఏఎల్ తన ప్రకటనలో పేర్కొంది. సమకాలీన యుద్ధ విమానాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ భద్రతా రికార్డులు తేజస్ సొంతమని బలంగా సమర్థించుకుంది. ఈ సమస్యపై నిబంధనల ప్రకారం లోతైన విశ్లేషణ చేస్తున్నామని, భారత వైమానిక దళంతో కలిసి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపింది.ఫిబ్రవరి 7న ఒక ఫ్రంట్‌లైన్ ఎయిర్‌బేస్‌లో తేజస్ జెట్ బ్రేక్ ఫెయిల్యూర్ కారణంగా రన్‌వేను దాటిందని, విమానం ఎయిర్‌ఫ్రేమ్‌కు పెద్ద నష్టం వాటిల్లిందని, పైలట్ సురక్షితంగా బయటపడ్డాడని కొన్ని మీడియా నివేదికలు పేర్కొన్నాయి. ఈ నివేదికలను హెచ్ఏఎల్ తప్పుడు సమాచారంగా తోసిపుచ్చింది.ఈ ఘటన తర్వాత, భారత వైమానిక దళం తమ వద్ద ఉన్న సుమారు 30-35 తేజస్ విమానాలన్నింటినీ తనిఖీల కోసం తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ ఘటనపై భారత వైమానిక దళం 'కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీ'కి ఆదేశించింది.



తన పేరుతో సంస్థల ఏర్పాటుపై స్పందించిన కేటీఆర్

కేటీఆర్ సేవా సమితి, కేటీఆర్ సేవ పేరుతో కార్యకలాపాలు తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని స్పష్టీకరణ

ఎవరైనా పని చేయాలనుకుంటే బీఆర్ఎస్ పార్టీలో కలిసి పని చేయాలని సూచన తన పేరుతో కొంతమంది సంస్థను ఏర్పాటు చేసినట్లు వచ్చిన వార్తలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తెలంగాణలో 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన' పేరుతో కొన్ని సంస్థలు కార్యకలాపాలు చేపడుతుండటంపై ఆయన స్పందించారు. తన పేరుతో ఎలాంటి సంస్థల నిర్వహణకు అనుమతి లేదని వెల్లడించారు. అలాంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించేది లేదని స్పష్టం చేశారు.తన పేరుతో కార్యకలాపాలు నిర్వహించే సంస్థలకు ఎలాంటి గుర్తింపు, అనుమతి లేదనే విషయం అందరు గుర్తించాలని అన్నారు. ఎవరైనా పనిచేయాలనుకుంటే కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ పరిధిలోనే చేయాలని కేటీఆర్ స్పష్టం చేశారు. తన పేరుతో పలు సంస్థల ద్వారా చేస్తున్న కార్యక్రమాలను నిలిపివేయాలని, తనపై అభిమానం ఉన్నవాళ్లు బీఆర్ఎస్ పార్టీతో కలిసి పనిచేయాలని సూచించారు.

పెళ్లి పీటల వరకు వెళ్లేదాకా నమ్మకండి: యువతులకు సజ్జనార్ హెచ్చరిక

నిశ్చితార్థం తర్వాత కూడా యువతులు అప్రమత్తంగా ఉండాలన్న సజ్జనార్ పెళ్లి ఖాయమైందని శారీరకంగా లోబరుచుకుంటారని హెచ్చరిక

పెళ్లి సమయం దగ్గర పడ్డాక తమ అసలు రంగు బయటపెడతారన్న సజ్జనార్

అదనపు కట్నం కోసం డిమాండ్ చేస్తారని హెచ్చరి పెళ్లి పేరుతో జరుగుతున్న కొత్త తరహా మోసాలు ఇప్పుడు తీవ్ర కలకలం రేపుతున్నాయి. కేవలం ప్రేమ వ్యవహారాల్లోనే కాకుండా, పెద్దలు కుదిర్చిన సంబంధాల్లో కూడా యువతులు మోసపోతుండటంపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక హెచ్చరికలు జారీ చేశారు. నిశ్చితార్థం అయిన తర్వాత కూడా యువతులు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

ప్రస్తుతం మోసగాళ్లు తమ పంథాను మార్చుకున్నారని, ముందుగా సంప్రదాయబద్ధంగా పెళ్లి చూపులు, నిశ్చితార్థం జరిపించుకుని... ఆ తర్వాత పెళ్లి ఖాయమైంది కదా అనే చనువును ఆసరాగా చేసుకుని యువతులతో సన్నిహితంగా మెలగడం, మాయమాటలతో వారిని ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేస్తూ శారీరకంగా లోబరుచుకోవడం వంటి ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని సజ్జనార్ తెలిపారు. తీరా పెళ్లి సమయం దగ్గర పడ్డాక, తమ అసలు రంగును బయటపెడుతూ... అదనపు కట్నం కావాలని, లేదంటే పెళ్లి రద్దు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నట్లు తన ట్వీట్‌లో పేర్కొన్నారు.అయితే, సమాజంలో పరువు పోతుందనే భయంతో చాలా మంది బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెనకాడుతున్నారు. బాధితుల మౌనాన్ని ఆసరాగా చేసుకుని ఈ కేటుగాళ్లు మరింతగా రెచ్చిపోతున్నారని షీ టీమ్స్ స్పష్టం చేస్తున్నాయని తెలిపారు. నిశ్చితార్థం అయినంత మాత్రాన గుడ్డిగా నమ్మకుండా, అబ్బాయి ప్రవర్తన, అతని స్నేహితులు, అతని అలవాట్లపై ముందే ఆరా తీయాలని సూచించారు. ముఖ్యంగా పెళ్లికి ముందే శారీరక సంబంధం కోసం ఒత్తిడి చేస్తే, అది కచ్చితంగా ప్రమాద సంకేతమని గ్రహించాలని హెచ్చరించారు.ఇలాంటి మోసగాళ్ల చేతిలో చిక్కుకున్న వారు భయపడకుండా ముందుకు రావాలని, బాధితుల వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసానిచ్చారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే హైదరాబాద్ షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ 9490616555 కు గానీ, లేదా అత్యవసరంగా డయల్ 100కు గానీ సమాచారం అందించాలని సూచించారు.

1,085 ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి

పర్యావరణ హితమైన పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వం ముఖ్య నిర్ణయం తీసుకుంది. ఎవశ్రీఖఅస్ఖుఖ ఖ్ఖ్ఫవ =శ్ఫుఎ ఎతీఖఅంజూశీతీ జశీతీజూశీతీఖ్ఫఅశీఅ కు మొత్తం 1,085 ఎలక్ట్రిక్ బస్సులను సరఫరా చేయడానికి ఖాశ్రీవఖీతీఖ +తీవవఖ్‌వఎష్ట్ర కు లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఖ్రాశీ×) జారీ అయింది. ఇవి ప్రధానమంత్రి ఈ-డ్రైవ్ (ఖ్రావీ జు-ణ=×ఎజు) కార్యక్రమంలో భాగంగా వచ్చేవి.ఈ ఒప్పందం కింద 12 మీటర్ల పొడవు ఉన్న లో-ఫ్లోర్ ఎలక్ట్రిక్ బస్సులు అందించబడతాయి, వీటిలో ఏసీ మరియు నాన్-ఏసీ రెండు వేరియంట్లూ ఉంటాయి. పలు సరికొత్త సస్పెన్షన్ సిస్టమ్‌లు కూడా×అర్‌మే అందించే వీరితో ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ అనుభవం లభిస్తుంది.బస్సులు ఉత్పత్తి మరియు సరఫరా భారతీయ రోడ్ల పరిస్థితులకు అనుగుణంగా రూపొందించబడ్డాయి, ఒక సారిగా ఛార్జింగ్ చేస్తే సుమారుగా 250?కిమీ పైగా ప్రయాణం చేయగల సామర్థ్యముంటుంది. ఛార్జింగ్ వ్యవస్థ కూడా వేగంగా --- సుమారు 45?నిమిషాల్లో పూర్తవుతుంది.ఈ భారీ ఎలక్ట్రిక్ బస్ ఆర్డర్ ద్వారా పర్యావరణ హానికర వాయువుల ఉద్గారాలను తగ్గించి, నగర రవాణాను మరింత శుభ్రమైనదిగా మార్చడమే లక్ష్యం. ఈ బస్సులు హైదరాబాదు సహా ఇతర పట్టణ ప్రాంతాల్లో నడిపే అవకాశముంది, తద్వారా పర్యావరణ ప్రయోజనాలు పెరుగుతాయి.ఇవి ఒక పెద్ద స్కేల్ బస్సు డిప్లాయ్‌మెంట్‌గా భావించబడుతున్నాయి, రాష్ట్రంలో పర్యావరణ-అనుకూల రవాణా విస్తరణకు ఇది గణనీయమైన అడుగు.



హైదరాబాద్ పోలీసుల స్పెషల్ సర్వీస్.. టూవీలర్ల కోసం మంచి సంబరాలు

హమారా చార్మినార్ వార్త పత్రికా హైదరాబాద్

రోడ్డు ప్రమాదాలను నివారించడానికి హైదరాబాద్ నగర పోలీసులు ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించారు. దీని ముఖ్య ఉద్దేశ్యం ద్విచక్ర వాహనదారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం, సురక్షిత ఆచరణలను ప్రోత్సహించడం. ఈ కాన్సెప్ట్‌కి పేరు "హెల్మెట్ బ్యాంక్". హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడుపుతూ పట్టుబడిన వారికి ట్రాఫిక్ పోలీసులు జరిమానా విధిస్తూనే, ఉచితంగా కొత్త హెల్మెట్‌ను అందిస్తున్నారు. హెల్మెట్ తీసుకునే ముందు, వ్యక్తిగత ఫోన్ నంబర్, అడ్రస్ మరియు ఇతర వివరాలను పోలీసులకు అందించాల్సి ఉంటుంది. 24 గంటల్లో కొత్త హెల్మెట్ కొనుగోలు చేసి పాత హెల్మెట్‌ను తిరిగి పోలీసులకు ఇవ్వకపోతే, వ్యక్తిగత వివరాల ఆధారంగా వారిని ట్రాక్ చేసి మరల జరిమానా విధించవచ్చు.ప్రస్తుతం మల్కాజ్‌గిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ హెల్మెట్ బ్యాంక్ కాన్సెప్ట్ ప్రారంభించబడింది. సికింద్రాబాద్ సంగీత్ జంక్షన్ వద్ద ప్రయోగాత్మకంగా దీన్ని అమలు చేశారు. విజయవంతమైతే, మిగిలిన పోలీస్ స్టేషన్లలో దశలవారీగా విస్తరించనున్నారు. ప్రధాన లక్ష్యం రోడ్డు ప్రమాదాల నివారణ, హెల్మెట్ వాడకంపై అవగాహన పెంపొందించడం.ప్రారంభ దినంలోనే పలువురు ద్విచక్రవాహనదారులకు బ్రాండెడ్ హెల్మెట్లను అందజేశారు. వారికి హెల్మెట్ బ్యాంక్ విధానం వివరించి, 24 గంటల్లో కొత్త హెల్మెట్ కొనుగోలు చేసి పాత హెల్మెట్ తిరిగి ఇవ్వాలని సూచించారు. హెల్మెట్ లేకుండా నడిచిన రైడర్ మరియు వెనుక కూర్చున్న వారికీ మోటారు వాహన చట్టం ప్రకారం 200--500 రూపాయల జరిమానా విధించబడుతుంది. అత్యధికంగా ఈ జరిమానా 1,000 రూపాయల వరకు పెరుగుతుందని అధికారులు పేర్కొన్నారు.





నడిరోడ్డుపై వరుడ్ని గన్‌తో బెదిరించి నవ వధువు కిడ్నాప్

పెళ్లి తంతు ముగిసిన తర్వాత తన భర్తతో కలిసి అత్తారింటికి వెళ్తున్న నవ వధువు మార్గమధ్యంలో కిడ్నాప్‌నకు గురయ్యింది. పాయింట్ బ్లాక్‌లో గన్‌తో బెదిరించి ఆమెను మాజీ ప్రియుడు ఎత్తుకెళ్లిపోయాడు. సినిమాను తలపించే ఈ ఘటన ఒడిశాలో ఆదివారం ఉదయం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బొలన్‌గీర్ జిల్లాకు చెందిన యువకుడు హరిబంధు పటేల్‌కు.. కంటామల్ గ్రామానికి చెందిన ఓ యువతితో పెళ్లి నిశ్చయమైంది. శనివారం రాత్రి వధువు గ్రామంలో వివాహం జరిగింది. కార్యక్రమం పూర్తయిన తర్వాత ఆదివారం తెల్లవారుజామున వధూవరులు, వారి కుటుంబసభ్యులు తమ గ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో వారు ప్రయాణిస్తున్న వాహనాన్ని తార్భా రోడ్డులోని బడాబంధ వద్ద గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు అడ్డగించారు. పాయింట్ బ్లాక్‌తో తుపాకి పెట్టి వరుడ్ని చంపుతామని బెదిరించి, కారులో ఉన్న వధువును బలవంతంగా కిందకు దింపి, అక్కడ నుంచి పరారయ్యారు. ఆమెను తీసుకుని వెళ్లిపోతుంటే.. వరుడు, అతడి కుటుంబసభ్యులు నిస్సాహాయంగా నిలబడిపోయారు. అనంతరం తార్భా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వరుడు ఫిర్యాదు చేశారు. తనను గన్ పాయింట్‌లో బెదిరించి, భార్యను అపహరించినట్టు ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

విచారణలో ఆమెను అపహరించిన వ్యక్తి మాజీ ప్రియుడని ప్రాథమికంగా పోలీసులు నిర్ధారించారు. నిందితుడు ఆచూకీ గుర్తించి, ఆమెను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తార్భా ఇన్‌స్పెక్టర్ అనితా కిడో తెలిపారు. వరుడు హరిబంధు పటేల్.. అతడి బందువులు కలిసి వివాహం కోసం వధువు గ్రామమైన కంటామల్‌కు వచ్చారని,పెళ్లి తంతు పూర్తయిన తర్వాత కారులో వెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు వారిని అడ్డగించి తుపాకితో బెదిరించి వధువును తీసుకెళ్లిపోయారని అన్నారు. యువతి మాజీ ప్రియుడు, అతడి ఇద్దరు స్నేహితులు కలిసి ఈ కిడ్నాప్ చేసినట్టు గుర్తించారు. పట్టపగలే ఈ ఘటన చోటుచేసుకోవడంతో ఆ ప్రాంతంలో కలకలం రేపింది. పోలీసు బృందాలు నిందితుల కోసం గాలిస్తున్నాయి. గతంలో అతడ్ని ప్రేమించిన యువతి.. తర్వాత అతడి తీరు నచ్చక వేరే యువకుడ్ని పెళ్లి చేసుకోవడంతో మాజీ ప్రియుడు జీర్ణించుకోలేకపోయాడు.



సమస్యల వలయంలో నర్సంపేట గర్ల్స్ హై స్కూల్

– గర్ల్స్ హైస్కూల్ కు టాయిలెట్స్ నిర్మించాలి
– ఏ ఐ ఎఫ్ డి ఎస్ ఆధ్వర్యంలో గర్ల్స్ హైస్కూల్ సందర్శన

చెన్నారావుపేట హమారా చార్మినార్ వార్తా పత్రిక 23

నర్సంపేట పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్ ప్రభుత్వ పాఠశాల సమస్యల సుడిగుండంలో విలయతాండవం చేస్తుందని ఏ ఐ ఎఫ్ డి ఎస్ (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య) వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండిపడ్డారు ఈ సందర్భంగా సోమవారం రోజున నర్సంపేట పట్టణంలో ఉన్నటువంటి గర్ల్స్ హైస్కూల్ ప్రభుత్వ పాఠశాలను ఏ ఐ ఎఫ్ డి ఎస్ (అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య)ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది అనంతరం ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జన్ను రమేష్ చుక్క ప్రశాంత్ లు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు అదేవిధంగా అక్కడి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆరవ తరగతి విద్యార్థులకు కనీసం క్లాసు రూమ్ లేకపోవడం వలన ఇప్పటికే వారు చెట్ల కింద కూర్చొని చదువుకుంటున్నారని ఆ విద్యార్థులకు క్లాస్ రూములు నిర్మించాలని కోరారు అదేవిధంగా సుమారు నాలుగు మంది విద్యార్థులు చదువుతున్న ఆ ప్రభుత్వ పాఠశాలలో టాయిలెట్స్ లేకపోవడం అనేది సిగ్గుచేటు అని అన్నారు అదేవిధంగా ఉన్నటువంటి టాయిలెట్స్ కు శుభ్రం లేకపోవడం కారణంగా మరియు ఉన్నవాటికి డోర్లు కూడా లేనటువంటి పరిస్థితి ఉంది అదేవిధంగా నీళ్ల వృధాగా పోతూ ఆట స్థలంలోకి వచ్చి ఆటస్థలమంతా కూడా బురదమయంతో ఉన్నది కనీసం ఆ నీరు అంతా కూడా భూమిలోనికి ఇంకెటట్టు ఇంకుడు గుంతలు నిర్మించాలని వారు కోరారు మరియు విద్యార్థులకు సరిపడా ఫ్యాన్లు లేవని మండిపడ్డారు ఒక్కో క్లాస్ రూముకు నాలుగు ఫ్యాన్లు ఉండేవి కానీ అందులో ఒక ఫ్యాన్ మాత్రమే ఉందని దీని వలన విద్యార్థులు రాబోయే ఎండాకాలంలో నానా అవస్థలు పడే అవకాశం ఉందని అన్నారు మరియు సెవెంత్ క్లాస్ విద్యార్థులకు డిజిటల్ ప్రొజెక్టర్ ఉన్నా కూడా అది ఉపయోగం లేనిదిగా అక్కడ ఉన్నది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా అనేక సమస్యలతో నర్సంపేట గర్ల్స్ హై స్కూల్ ప్రభుత్వ పాఠశాల విలయతాండవం చేస్తుందని అన్నారు కాబట్టి తక్షణమే స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి నర్సంపేట గర్ల్స్ హై స్కూల్ ప్రభుత్వ పాఠశాలకు





మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రధానంగా విద్యార్థులకు మూత్రశాలలు నిర్మించాలని అన్నారు విద్యార్థులు ఆట స్థలంలో కూర్చుని భోజనం చేస్తున్నారని కాబట్టి విద్యార్థులకు డైనింగ్ హాల్ నిర్మించాలని అన్నారు కన్స్ట్రక్షన్ లో ఉన్న బిల్డింగ్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు లేనియెడల పెద్ద ఎత్తున ఏ ఐ ఎఫ్ డి ఎస్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వరుణ్ తేజ్ తరుణ్ చరణ్ జాన్ వర్షిత్ పల్లవి సుగుణ మానస అఖిల తదితర విద్యార్థులు పాల్గొన్నారు

పురిటిలోనే పుత్తడి బొమ్మను పూడ్చి పెడుతున్నమా.

– ఓ సమాజమా ఏమౌతుంది నీ మానవత్వం.

నారాయణపేట జిల్లా : హమారా చార్మినార్ వార్త పత్రిక

ముక్కు పచ్చలారని ముత్యాల అనురాగాలపట్టి అల్లారు ముద్దుగా పెంచుకునే పసిహృదయాల్ని పురిటిలోనే తుంచే దుర్మార్గపు మనుషుల మధ్య మనం బతుకుతున్నామా అని భయమేస్తుంది.అభం శుభం తెలియని చిన్నారి తల్లి నీ కటిక మనస్సు తో కాలికింద నడిపిన ఉదంతం చూస్తున్నాం ఎంత ఘోరం ఆ తల్లి పడే తపన మరో తల్లికి రావొద్దు,చీ చీ ఎలాంటి పనికి రాని యదవ ప్రభుత్వపాలనలో బతుకుతున్నాం పోలీస్ డిపార్ట్మెంట్ మొత్తం కాంగ్రెస్ పార్టీ కండువాలు డ్రెస్ లు వేసుకొని డ్యూటీ చెయ్యండి. నాగర్ కర్నూల్ జిల్లాలో రెండు నెలల పసి కందును తొక్కి సంపిన వ్యక్తులను ఎందుకు అరెస్ట్ చేయడం లేదో అర్థం కావడం లేదు ఇంత దుర్మార్గపు ప్రభుతమా తక్షణమే వారిని అరెస్ట్ చేయాలి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలి డిమాండ్ చేస్తున్నా



రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో మూడవ స్థానంలో జూనియర్ కళాశాల విద్యార్థి ఆస్మా...

హమారా చార్మినార్ వార్త పత్రిక జన్నారం 23

ప్రభుత్వ జూనియర్ కళాశాల జన్నారం నందు సిఈసి గ్రూప్ చెందిన ఎం.డి. ఆస్మా. కరాటే పోటీలో 16 ఇయర్స్,47 కేజీ తో జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఎంపిక కావడం జరిగింది, రాష్ట్రస్థాయిలో కరాటే పోటీలో థర్డ్ ప్రైజ్ 5000 రూపాయలు పొందడం మరియు మెడల్ తీసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎం.డి. ఆస్మా విద్యార్థిని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,స్పోర్ట్స్ లెక్చరర్ మైస కుమారస్వామి,అధ్యాపక బృందం బాపురావు,సాయి కుమార్, రవీందర్, నాగేశ్వర్ రావు,మోహన్, దేవేందర్,శశికళ,స్వరూప,కరుణాకర్,కుమార స్వామి,శివరాం విద్యార్థి పట్ల హర్షం వ్యక్తం చేశారు.



రాష్ట్ర స్థాయి క్రీడల్లో మెరిసిన పోలీస్ క్రీడాకారులు

.

– పోలీస్ కమిషనర్ అభినందనలు
– ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహిస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

హమారా చార్మినార్ తెలుగు దినపత్రిక 23-2-26

క్రీడల్లో ప్రతిభ కనబరిచిన పోలీస్ క్రీడాకారులను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ గ్రౌండ్స్‌లో హోరాహోరీగా నిర్వహించబడిన క్రీడోత్సవాలు రెండు రోజుల క్రితం ముగిశాయి.ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన పోలీస్ క్రీడాకారులను సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అభినందించారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన సభకు కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై, పతకాలు సాధించిన క్రీడాకారులను వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు క్రీడాకారులను అభినందించారు. క్రీడలకు సమయం కేటాయించే పోలీస్ అధికారులకు పూర్తి స్థాయి సహకారం అందించబడుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి శాఖకు మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.క్రీడల్లో విజయం సాధించడం క్రమశిక్షణ, సమన్వయం మరియు నిరంతర సాధన వల్లే సాధ్యమని పేర్కొంటూ,శాఖ తరఫున క్రీడాకారులకు అన్ని విధాల మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు.క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యాన్ని పెంపొందిస్తాయని, విధి నిర్వహణలో క్రీడాస్ఫూర్తి ఎంతో అవసరమని తెలిపారు. 4వ తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ మీట్-2026లో కాలేశ్వరం జోన్ నుండి 150 మంది పాల్గొనగా,అందులో 30 మంది క్రీడాకారులు 23 పతకాలు సాధించారు. అందులో బంగారు పతకాలు --7, వెండి పతకాలు --8, కాంస్య పతకాలు --8 ఉన్నాయి.రామగుండం పోలీస్ కమిషనరేట్‌కు చెందిన 15 మంది క్రీడాకారులు, ములుగు జిల్లా నుండి 5 మంది, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుండి 6 మంది, జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి 4 మంది పతకాలు సాధించారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఏవో శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ కృష్ణ, ఆర్ఐలు శేఖర్, పెద్దన్న, సీసీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



బెల్లంపల్లి: బొలేరో-డీసీఎం ఢీ.. పలువురికి తీవ్ర గాయాలు!

హమారా చార్మినార్ తెలుగు దినపత్రిక 23-2-26

మండలంలోని తాళ్ల గురజాల గ్రామ పంచాయతీ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వాలీబాల్ కోర్టు వద్ద ఉన్న ప్రమాదకర మలుపులో అతివేగంగా వస్తున్న బొలేరో, డీసీఎం వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదానికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.



ఘోర రోడ్డు ప్రమాదం...

-అదుపు తప్పి ఆర్టీసీ బస్సు బ్రిడ్జిపై నుంచి లోయలో బోల్తా

హమారా చార్మినార్ వార్త పత్రిక 23 ఉట్నూర్

సోమవారం ఉదయం బ్రిడ్జి పై నుంచి ఆర్టీసీ బస్సు లోయల పడిన ఘటన ఉట్నూర్ మండలం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే...మండలం కేంద్రంలోని శ్యాంపూర్ గ్రామ సమీపాన సోమవారం ఉదయం నుంచి ఆర్టీసీ బస్సు లోయలో పడింది.ఈ ఘటనలో ఐదుగురు ప్రయాణికులు గాయపడ్డారు స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో, ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అత్యవసర సేవల సిబ్బంది,సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.ఈ ప్రమాదానికి గురైన బస్సు ఆసిఫాబాద్ డిపోకు చెందినదిగా గుర్తించారు.ఈ ప్రమాదానికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని ఉట్నూర్ ఎస్సై తెలిపారు.



జనహిత అన్నపూర్ణ 387 వ సారి అన్నదాన కార్యక్రమం.

కీ.శే. దాసి రమాదేవి12 వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం.

బెల్లంపల్లి హమారా చార్మినార్ తెలుగు దినపత్రిక.23-2-26

సోమవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 387 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రోజు 387 వ సారి అన్నదాన కార్యక్రమం కొరకు దాత కీ.శే. శ్రీమతి దాసి రమాదేవి గారి 12 వ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు శ్రీమతి శ్రీ దాసి ఉమాదేవి-సదానందం దంపతులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత దాసి ఉమాదేవి-సదానందం దంపతులు కుటుంబ సభ్యులు దాసి సతీష్, చిప్ప అజయ్ మరియు జనహిత సేవా సమితి సహాయ కార్యదర్శి గొడిసెల శేఖర్, కార్యవర్గ సభ్యులు భీమిని కనకయ్య, నిచ్చకోల గురుస్వామి, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కౌన్సిలర్ రద్దు పై కోర్టు స్టే కు కృషి చేస్తా..

- గుండ స్నేహకు కేటీఆర్ హామీ

హమార చార్మినార్ వార్త దిన పత్రిక 23

కోమరంభీం ఆసిఫాబాద్ జిల్లాఇటీవల జరిగిన ఆసిఫాబాద్ మున్సిపాలిటీ ఎన్నికలలో విప్ ధిక్కరించి బిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచారని కౌన్సిలర్ సభ్యత్వాన్ని రద్దు చేసిన నేపథ్యంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మితో కలిసి హైదరాబాద్ లోని కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో పరిస్థితిని ఆయనకు వివరించామని కేటీఆర్ మాట్లాడుతూ కౌన్సిలర్ పదవికి ఎటువంటి డోకా లేదని హామీ ఇచ్చినట్లు గుండ శ్యామ్ దంపతులు తెలిపారు.
తన వ్యక్తిగత లాయర్ తో మాట్లాడి వారం రోజుల్లోపు కౌన్సిలర్ రద్దు పై స్టే వచ్చే విధంగా కృషి చేస్తానని తెలిపినట్లు వివరించారు.ఎమ్మెల్యే కోవలక్ష్మి తో కలిసి పని చేయాలని సూచించడంతో పాటు రానున్న రోజుల్లో తమ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో తిర్యాని బీఆర్ఎస్ నాయకుడు జగదీష్ పాల్గొన్నారు.



గూడెం గ్రామంలో 33/11 సబ్ స్టేషన్ కు భూమి పూజ నిర్వహించిన

- సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

హమారా చార్మినార్ తేలుగు దినపత్రిక ఫిబ్రవరి 23

కోమరంభీం ఆసిఫాబాద్ జిల్లాచింతలమానేపల్లి మండలంలోని గూడెం గ్రామంలో గూడెం మరియు పరిసర 23 గ్రామాల ప్రజలు లో ఓల్టేజ్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు గారు చొరవ తీసుకుని 33/11kఎ సబ్ స్టేషన్ ను ఇటీవల మంజూరు చేయించడం జరిగింది.
గత నెల ఆసిఫాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు శిలాఫలకాన్ని ఆవిష్కరించడం జరిగింది.
ఈ రోజు గూడెం గ్రామాన్ని సందర్శించిన సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు అక్కడ భూ కేటాయింపు సమస్యను పరిష్కరించి భూమి పూజ నిర్వహించి గ్రామస్తులకు పలు సూచనలు చేయడం జరిగింది. అలాగే గ్రామాల్లో అదనంగా కరెంట్ స్తంభాలు మరియు లైన్లు కావాలంటే విద్యుత్ ఏఈలను సంప్రదించి దరఖాస్తు పెట్టుకోవాలని సూచించారు.గూడెం బాబాసాగర్ రోడ్డు హ్యామ్ కింద మంజూరు చేయించడం జరిగిందని త్వరలోనే పనులు మొదలు పెడతామని తెలిపారు. చాలా కాలం తర్వాత బెజ్జూర్ నుండి అహేరీ వరకు వయా గూడెం బస్సులు నడుస్తున్నాయని, దీని ద్వారా బెజ్జూర్ మరియు చింతలమానేపల్లి మండలాల ప్రజలకు సౌకర్యం ఏర్పడిందని తెలిపారు.దశల వారీగా గ్రామస్తుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఈఈ సివిల్ శ్రీనివాస్, డీఈ వీరేశ, ఏడీఈ ఇర్ఫాన్, ఏఈ అంజల్ కుమార్, కాంట్రాక్టర్ కమ్మరి సత్తయ్య, సర్పంచ్ సునీత అశోక్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రవీణ్, నాయకులు ఎల్ములే మల్లయ్య, డుబ్బుల వెంకయ్య, డుబ్బుల నానయ్య, మాజీ సర్పంచ్ చౌదరి నానయ్య, మాజీ ఎంపీటీసీ చౌదరి రంగయ్య, చౌదరి హరి, సత్పుతే తుకారాం, పవన్ పురోహిత్, డుబ్బుల రావు, దేశ్ ముఖ్ భద్రేశ్వర్, శంకర్, గూడెం గ్రామస్తులు పాల్గొన్నారు.



మల్లన్న దేవుడి ఆలయ కమిటీకి 5000-/ అందజేత...

హమారా చార్మినార్ వార్త పత్రిక 23 జన్నారం

జన్నారం మండల కేంద్రంలోని కవ్వాల్ అగ్గి మల్లన్న స్వామి ఆలయంలో పట్నాల వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా వంగ వెంకటేష్ యాదవ్ తన ఉదారతను చాటుకున్నారు.తన చిన్న కుమార్తె వైష్ణవి చేతుల మీదుగా పట్నాల నిర్వహణ కోసం 5,000 రూపాయల నగదును ఆలయ కమిటీకి విరాళంగా అందజేశారు.దైవ కార్యానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వెంకటేష్ యాదవ్ ను,వారి కుటుంబాన్ని ఆలయ పూజారులు,గ్రామస్తులు అభినందించారు





ప్రజావాణి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

హమార చార్మినార్ వార్త దిన పత్రిక 23



మంచిర్యాల న్యూస్,:ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)పి.చంద్రయ్య,మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి అర్జీదారుల నుండి నుండి దరఖాస్తులు స్వీకరించారు.లక్షెట్టిపేట మండలం గోదావరి రోడ్డు ప్రాంతానికి చెందిన మామిడి రాజశేఖర్ నిరుపేద దివ్యాంగుడిని అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.నస్పూర్ మండలం తీగల్ పహాడ్ గ్రామానికి చెందిన సంకు విజయ పద్మ, విష్ణు స్వరూప్ లు తమ గోదాములో ధాన్యం నిల్వ చేసినందుకు గాను కిరాయి సొమ్ము ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.నెన్నెల మండల కేంద్రానికి చెందిన రైతులు తమకు 2007 సంవత్సరంలో ఇచ్చిన భూమిలో తాము సాగు చేసుకుంటున్నామని,డిజిటల్ పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.భీమారం మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన ఎన్ రెడ్డి చిన్న రాజయ్య తనకు గల భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకున్నారని,ఇట్టి పట్టాను రద్దుచేసి తిరిగి తనకు భూమిని అప్పగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.బెల్లంపల్లి మండలం గంగారం నగర్ బస్తికి చెందిన చిప్ప హరీష్ బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని వ్యాపారం కొనసాగిస్తున్న విషయంపై వెంటనే స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ అర్జీ సమర్పించారు.బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలోని బిసి కాలనీలో జిల్లా కలెక్టర్ ఆదేశాలను ఉల్లంఘిస్తూ చట్టవిరుద్ధంగా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ అక్రమంగా చేపట్టిన పనులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఆ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఆ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ గద్వాల జిల్లాలో రైతు సంఘర్షణ సభలో పాల్గొన్న కవిత

హమార చార్మినార్ వార్త దిన పత్రిక 23

బీఆర్ఎస్ పూర్తిగా ఫెయిల్ అయిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగిన 'రైతు సంఘర్షణ' సభలో ఆమె మాట్లాడుతూ, తనకు జోగులాంబ అమ్మవారు సెంటిమెంట్ అని తెలిపారు. తెలంగాణ ఉద్యమం సమయంలో ఏ కార్యక్రమం మొదలైనా ఉత్తర తెలంగాణలోని కరీంనగర్ జిల్లా నుంచి ఎక్కువగా ప్రారంభమయ్యేదని అన్నారు.కానీ భవిష్యత్తులో మనం ఏర్పాటు చేయబోయే పార్టీ మొదలు అన్నీ జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ప్రారంభం చేయాలని నిర్ణయించుకున్నానని అన్నారు. ఇక్కడి నడిగడ్డ ప్రజలు నిజాయతీపరులని, అలాగే ఈ గడ్డపై నుంచి ఏ కార్యక్రమం ప్రారంభించినా జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని భావిస్తున్నానని అన్నారు. పరిశ్రమలకు కరెంట్ ఇస్తున్నారు కానీ కష్టపడి పనిచేసే రైతులకు ఇవ్వడం లేదని విమర్శించారు.జోగులాంబ అమ్మవారి దయతో గద్వాల జిల్లా నుంచే తెలంగాణ జాగృతి జైత్రయాత్ర ప్రారంభమైందని అన్నారు. వడ్డేపల్లి మున్సిపాలిటీని తాము గెలుచుకున్నామని వెల్లడించారు. కానీ వడ్డేపల్లిలో తాము గెలిచిన తర్వాత తమ వారిని అధికార పార్టీ వారు దగ్గరకు తీసుకున్నారని మండిపడ్డారు. అసలు గద్వాల ఎమ్మెల్యే ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని సవాల్ చేశారు. ఏ పార్టీలో ఉన్నారో చెప్పుకోలేని వారు ఎమ్మెల్యేగా ఉన్నారని మండిపడ్డారు.సమాధానం చెప్పకుంటే ఎమ్మెల్యే రాజీనామా చేయాలని సవాల్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ తనను సస్పెండ్ చేస్తే ఆ మరుక్షణం తాను ఆ పార్టీ నుంచి వచ్చిన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని గుర్తు చేశారు. రాజకీయాల్లో నీతి, నిజాయతీ, ధైర్యం ఉండాలని వ్యాఖ్యానించారు. మన ప్రాంతం నుంచే నీళ్లు పోతున్నాయి కానీ మనకు మాత్రం అందడం లేదని అన్నారు.నడిగడ్డ ప్రాంతానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా చేసిందేమీ లేదని అన్నారు. ప్రభుత్వంలో ఎవరున్నా ఇచ్చిన హామీలు నెరవేర్చేలా ప్రభుత్వాలతో పని చేయించడం కోసమే కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరు ఏమిచ్చినా తీసుకోవాలని, కానీ పని చేసేవారికి ఓటు వేయాలని సూచించారు.త్వరలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు వస్తున్నాయని, అప్పుడు డబ్బులు ఇచ్చినా తీసుకోవాలని, కానీ మీకోసం కొట్లాడే జాగృతి అభ్యర్థులకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికలకు ముందు చెప్పిందని గుర్తు చేశారు. కానీ ఈ హామీలు ఇప్పటి వరకు నెరవేర్చలేదని అన్నారు.

విలేజ్ లెవల్ ఫైనాస్ లీటరస్ క్యాంపు (వి ఎల్ ఎఫ్ ఎల్ సి) ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఆర్ బి ఐ ...

హమారా చార్మినార్ వార్త పత్రిక మంచిర్యాల జిల్లా, 23,

భీమిని గ్రామంలో రైతు వేదిక లో వి ల్ ఫ్ ల్ సి సాధసులో ఆర్థిక అక్షరాస్యత మరియు సామాజిక భద్రత పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ అశోక్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతా కలిగి ఉండాలని, కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రత పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమాయోజన పథకం కింద 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల వారు సంవత్సరానికి రూ.436 ప్రీమియం చెల్లిస్తే, ప్రమాదం, కరెంట్ షాక్, పాముకాటు లేదా సహజ మరణం సంభవించినట్లయితే రూ.2 లక్షల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు. అలాగే టీజీబీ బ్యాంకు మేనేజర్ శైలేష్ మాట్లాడుతున్నావ్ ప్రధానమంత్రి సురక్ష బీమా పతకం గురించి వివరించారు.
ఈ కార్యక్రమంలో రీ-కేవైసీ ప్రాముఖ్యత, సైబర్ నేరాలపై జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు. ఈ అంశాలను సులభంగా ప్రజలకు చేరవేశారు.
ఈ కార్యక్రమంలో టీజీబీ బ్యాంకు మేనేజర్, ఆర్బిఐ సిఎఫ్ఎల్ కౌన్సిలర్ ఎన్నం. అశోక్ మాట్లాడుతూ ఆన్లైన్ మోసాల పైన అవగహన కలిపించారు ఈ యొక్క కార్యక్రమం లో బ్యాంకు మేనేజర్ శైలేష్, ఎంపీడీఓ,సిబ్బంది అకౌంటెంట్ రవి,సత్యనారాయణ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





"మూడో ప్రపంచ యుద్ధం మొదలైపోయింది": జెలెన్‌స్కీ

ఉక్రెయిన్-రష్యా యుద్ధం మరో కీలక మలుపు తిరిగింది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రతిపాదిస్తున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. కీవ్‌లోని ప్రభుత్వ ప్రధాన కార్యాలయంలో జరిగిన తాజా ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. పుతిన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. ప్రపంచం ఇప్పటికే మూడో ప్రపంచ యుద్ధంలోకి అడుగు పెట్టిందని.. దీనిని అడ్డుకోవడానికి పుతిన్‌పై ప్రపంచ దేశాలు సైనిక, ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచాలని పిలుపునిచ్చారు.
శాంతి కోసం భూభాగాలను వదులుకోం!య ఆక్రమించిన ప్రాంతాలతో పాటు ప్రస్తుతం ఉక్రెయిన్ ఆధీనంలో ఉన్న డోనెట్స్క్, ఖేర్సన్, జపోరిజ్జియాలోని మరికొన్ని వ్యూహాత్మక ప్రాంతాలను వదులుకోవాలనే పుతిన్ డిమాండ్‌ను జెలెన్‌స్కీ తప్పుబట్టారు. "నేను దీనిని కేవలం భూమిగా చూడటం లేదు.. ఇది ఒక పరిత్యాగం. ఆ ప్రాంతాల నుంచి మా దళాలను ఉపసంహరించుకోవడం అంటే మా రక్షణ వ్యవస్థను బలహీన పరుచుకోవడమే. అక్కడ నివసిస్తున్న లక్షలాది మంది మా పౌరులను శత్రువుల పాలు చేసి.. వారిని వదిలేయడమే అవుతుంది. ఇది మా సమాజాన్ని చీలుస్తుంది" అని జెలెన్‌స్కీ ఆవేదన వ్యక్తం చేశారు.ఇదీ చూడండి: ఉక్రెయిన్ ఉన్నతాధికారుల హత్యకు రష్యా భారీ కుట్ర.. ఒక్కొక్కరి తలపై రూ.90 లక్షల నుపాపుతిన్‌కు కావాల్సింది విరామం మాత్రమే!ఒకవేళ భూభాగాలను వదులుకుంటే పుతిన్ సంతృప్తి చెందుతారా? అన్న ప్రశ్నకు జెలెన్‌స్కీ ఆసక్తికర సమాధానం ఇచ్చారు. పుతిన్ ఇప్పుడు కాల్పుల విరమణ కోరుకుంటున్నది కేవలం తన దళాలు తిరిగి పుంజుకోవడానికి మాత్రమేనని జెలెన్‌స్కీ విశ్లేషించారు. ఐరోపా భాగస్వాములు పుతిన్ కోలుకోవడానికి 3 నుంచి 5 ఏళ్లు పడుతుందని భావిస్తున్నప్పటికీ.. ఆయన కేవలం రెండేళ్లలోనే మళ్లీ సిద్ధమవుతారని హెచ్చరించారు. ఆ తర్వాత ఆయన తదుపరి లక్ష్యం ఏ దేశం అవుతుందో ఎవరికీ తెలియదని.. కానీ యుద్ధాన్ని కొనసాగించడమే పుతిన్ నైజమని స్పష్టం చేశారు.ప్రపంచానికి జెలెన్‌స్కీ హెచ్చరిక..రష్యా.. ప్రపంచంపై తనదైన జీవనశైలిని రుద్దాలని చూస్తోందని, స్వేచ్ఛాయుత ప్రపంచాన్ని మార్చడమే పుతిన్ లక్ష్యమని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. అందుకే ఆయన్ను వెనక్కి తగ్గించేలా అంతర్జాతీయ సమాజం ఉమ్మడి పోరాటం చేయాలని కోరారు. ఉక్రెయిన్ ఓడిపోవడం లేదని, అంతిమంగా విజయం తమనే వరిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

హైదరాబాద్ మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని నిర్ణయం

హైదరాబాద్ మెట్రో రైలుకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని మంత్రివర్గం ఈరోజు నిర్ణయించింది. మెట్రో రైలు స్వాధీనంపై ఇదివరకే ప్రభుత్వం ప్రకటన చేసింది. స్వాధీనం చేసుకునే ప్రక్రియను పర్యవేక్షించడానికి మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించింది.ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్, జూపల్లి కృష్ణారావులతో ఈ ఉపసంఘాన్ని నియమించింది. గత సంవత్సరం సూత్రప్రాయంగా జరిగిన ఒప్పందంలో ఎల్ అండ్ టీకి రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఏకమొత్తంగా చెల్లించాలని, రూ.13 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకోవాలని అవగాహనకు వచ్చాయి. నాటి నుంచి స్వాధీన ప్రక్రియ ప్రారంభమైంది.





Edited, Published and owned by MOHAMMAD FEROZ , Published at : H NO 11-74,MADARAM TOWNSHIP MANCHIERIAL (Dist)TELANGANA .Printed at NALIVELI EXPRESS, H NO 1-1-A 9 T-10,MAIN ROAD,PATTIKONDA ,KURNOOL (Dist),Andhra Pradesh. PRGI Registration No : TGTEL/26/A1259 Editor : MOHAMMAD FEROZ Email: MOHAMMADFEROZ753@GMAIL,COM,CELL 9441617622